

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 20 జనవరి 2026 పేజీలు 8


# గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్‌లదే కీలక పాత్ర

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ప్రజలకు మెరుగైనపాలన అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ కోరారు. ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఉద్దేశించి సోమవారంనుండి ఫిబ్ర వరి 28 వరకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమ వారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీలో జ్యోతి వెలి గించి ప్రారంభించారు. మొదటివిడత శిక్షణను నల్గొండ, నకిరేకల్ నియో జకవర్గాలలోని మండలాలు, అలాగే తుంగతుర్తి నియోజకవర్గం లోని శాలిగౌరారం మండల సర్పంచ్‌లకు 5రోజులపాటు ఇవ్వనున్నారు. ముందు గా జిల్లా కలెక్టర్ నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజలు సర్పంచులకు కల్పించిన ఒక గొప్ప అవకాశం అని అన్నారు. మహా త్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందు తుందని అన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలు తీర్చడంలో,ప్రభుత్వ పథకా లను ప్రజలకు చేరవేయడంలో సర్పంచులది కీలకపాత్ర అని అన్నారు. చట్టపరంగా సర్పం చుల హక్కులు, బాధ్యతలు, వివిధ ప్రభుత్వ పథకాల వివరాలు సమగ్రంగా తెలుసుకొని ప్రజలకు సుపరిపాలన అందించాలని నూతన సర్పంచ్ లతో కోరారు. 5రోజుల శిక్షణా కార్యక్రమంలో అన్నివిషయాలను క్షుణ్ణంగా చర్చిం చడం జరుగుతుందన్నారు. సర్పంచులు మంచి నడవడికతో ప్రజా సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి దక్కిన పదవి కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఇం చార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్‌డిఓ అశోక్ రెడ్డి మాట్లాడారు.డిప్యూటీ కమిషనర్ కె. అనిల్ కుమార్, హైదరాబాద్ ట్రైనింగ్ సెంటర్ హెడ్ డి. రాఘవేంద్ర రావు, డిపిఓ శంకర్ నాయక్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

# ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి

## జిల్లాలోని అన్ని శాఖలు వారి డిడిఓ బ్యాంక్ అకౌంట్ వివరాలు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమా వేశం మందిరంలోసోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదుల పై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరిం చాలని , ప్రజావాణి దరఖాస్తులపై పర్యవేక్షణ ఉంటుందని అలాగే కొన్ని శాఖలలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని ,వాటిని తగ్గించుకో వాలని, జిల్లాలోని ప్రతి శాఖ తమ యొక్క డిడిఓ బ్యాంక్ అకౌంట్ వివరాలు జిల్లా అకౌంట్ వెరిఫికేషన్ కమిటీ కి సంబంధిత ప్రొఫార్మాలో పూర్తిచేసీ కమిటీ ముందు హాజరుకావాలని కలెక్టర్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 21 దరఖాస్తులు, డి డబ్ల్యు ఓ 5, డీపీఓ 4, డి ఎం అండ్ హెచ్ ఓ 2 మిగిలిన 11 దరఖాస్తులు వివిధ శాఖల కి చెందినవని, మొత్తం (మిగతా వార్త 2వ పేజీలో)

# మహిళలు స్వయం శక్తితో పైకి ఎదగాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
మహిళలు స్వయం శక్తితో పైకి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 11.38 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. అంతేకాక ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సులో ప్రయాణం చేసినట్లు చెప్పారు. సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఎసచవతీతీచల్బీసీ వద్ద 5 కోట్ల రూపాయలతో రెండు ఎకరాల విస్తీర్ణంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలతో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తుండగా, ప్రభుత్వమే స్థలం ,రుణాలు మంజూరు చేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇన్నలు ఇస్తా మని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పిల్లలను బాగా చదివించుకోవాలని,చిన్న వయసు లో పెళ్లిళ్లు చేయవద్దని, ఎవరైనా ఆర్థిక స్తోమత లేక పెద్ద పెద్ద చదువులు చదివించలేకపోతే తనను సంప్రదిస్తే సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడా పాఠశాలను 13 కోట్ల రూపాయలతో ప్రైవేట్ పాఠశాలలకు మించి అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామని, త్వరలోనే ప్రారం భోత్సవం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐటిపాములలో 50 లక్షల రూపాయలు వెచ్చించి 50మందిమహిళలకు సోలార్‌ప్యానల్ ఏర్పాటు చేయిం చామని, దాని ద్వారా వారు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళల ను కోటీశ్వరులను చేసే వరకు వారి వెంటే ఉంటామని మంత్రి




వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహి ళలకు ఉచిత బస్సు తోపాటు ,వారి అభ్యున్నతికి కుటుంబాల తోడ్పాటుకు అనేక కార్యక్రమాల అమలు చేస్తున్నదని తెలిపారు. ఆర్థికంగా వారు నిలదొక్కు నేందుకు వడ్డీ లేని రుణాలను (మిగతా వార్త 2వ పేజీలో)

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా పర్యటన సందర్భంగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలి...జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముగ్దమ్ నగర్ లో 126 కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజికీ, కోదాడలో నవోదయ స్కూల్ కు శంకుస్థాపన సందర్భంగా, మట్టపల్లి దేవాలయం సందర్శన సందర్భం గా జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్ నందు ఎస్పీ కె నర్సింహ తో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో గవర్నర్ పర్యటన జిల్లాలో ఉన్నందున అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అలాగే హెలిపాడ్, త్రాగునీరు శానిటేషన్, దేవాలయం అలంకరణ, ప్రోటోకాల్ విధులు, స్టాల్స్ ఏర్పాటు, ఆహ్వాన పత్రికలు, సౌండ్ సిస్టం, అధికారులకు సిబ్బందికి పాసు లు, శిలాఫలకాలు మొదలగు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎటువంటి లోటు పాట్లు లేకుండా అధికారులందరూ సమిష్టి కృషితో పనిచేసి గవర్నర్ పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా బందోబస్తు




ఏర్పాట్లు, వెహికల్ పాసులు, తమ శాఖకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయబడతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ కే సీతా రామారావు, డిపిఓ యాదగిరి, ఇన్చార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, జిల్లా వైద్యా ధికారి పి వెంకటరమణ, కోదాడ, హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్లు, మట్టపల్లి దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, ఈవో జ్యోతి జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దారులు కవిత,మంగా, ఆర్ అండ్ బి డిఇ సీతారామయ్య హాజరయ్యారు.

# రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలోపేతం చేయాలి

**జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**విద్యా నిధికి రూ లక్షలు చెక్కు అందజేసిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయా లకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీఆరచవతీతీచస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక సీతారామ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని అందుకే మనమంటే సమాజానికి ఈర్ష్య అన్నారు. మనలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారం తా ప్రతి రోజు ఓ గంట పాటు మన వర్గానికి ఉచిత సేవలు అందించా ల్సింది విజ్ఞప్తి చేశారు. రెడ్డిలంటే పౌరుషమని, నాయకత్వం, త్యాగగుణమని లీడర్ షిప్ అనేది రెడ్డిలు తయారు చేసుకుందే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని అందుకు కావాల్సిన మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి రూ లక్ష రూపాయల చెక్కును అందజేశారు.



అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారిగా మద్ది సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయ్ పాల్ రె డ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గంగ లింగారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీదర్రెడ్డి, చిలుముల సైదిరెడ్డి, కో-ఆర్డినేటర్లుగా దండ వెంకటరెడ్డి, కొణతం వెంకట్రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వెన్న వెంకట్రెడ్డి, గుత్త సోమిరెడ్డి, గవ్వ కేశవరెడ్డి, మంగళంపల్లి వీరారెడ్డి, వెన్న లింగారెడ్డి, పగడాల ఉపేందర్రెడ్డి, గుత్తికొండ రమేష్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, చింతరెడ్డి పాపిరెడ్డి, ఏలేటి ప్రవీణ్ రెడ్డి, సూరం అనిల్రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్రెడ్డి, గోదాల రంగారెడ్డి, నూకల సుదర్శన్రెడ్డి, వెంకటరెడ్డి, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనదని యాదాద్రి భువనగిరిజిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం పోచంపల్లి మండలం జలల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకి గ్రామ పంచాయతీ పాలన, విధులు,అభివృద్ధి కి సంబందించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ కిషోర్ రెడ్డి, డైరెక్టర్ విహారి, జడ్పీ సి ఈ ఓ శోభా రాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, యమ్. ఆర్. ఓ శ్రీనివాస్ రెడ్డి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్ల డుతూ గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలి అంటే సర్పంచ్ లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లో సర్పం చ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో భాగం గా క్షుణ్ణం గా అవగాహనచేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉంటుందన్నారు.ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్ర



మాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథ కాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్?ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందనిపంచా యతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు.కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో యం పి డి ఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, యం పి ఓ లు, నూతన సర్పంచ్ లు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తగా సత్యనారాయణ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



సుప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యునిగా ( ధర్మకర్తగా ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రధాన అనుచరులు (ప్రజ్ఞా పురం)సత్యనారాయణ నియమితులయ్యారు. దేవస్థానం ధర్మకర్తగా నియమకం పట్ల సత్యనారా యణ హర్షం వ్యక్తం చేస్తూ తనని ధర్మకర్తగా నియమించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు సత్యనారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సాక్షాత్తు ఆ పరమశివునిసేవలో భాగస్వామినికావడంతన పూర్వ జన్మ సుకృతం అని సత్యనారాయణ మీడియా సమావేశంలో తెలిపారు.

## చెరువుగట్టు క్షేత్రంలో అమావాస్య సందర్భంగా భక్తుడి వాహనం చోరీ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు అమావాస్య సందర్భంగా భక్తులు అధిక దర్శనమిచ్చారు. భక్తులకు సరైన సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. మునుగోడు మండలం రాగి గూడెం గ్రామానికి చెందిన ఉడుత సైదులు అమావాస్య సందర్భంగా చెరువుగట్టు పుణ్యక్షేత్రం కు దైవ దర్శనం నిమిత్తం కుటుంబ సమేతంగా విచ్చేసి పార్కింగ్ స్థలం దగ్గర తన యొక్క ద్విచక్ర వాహనం ఫ్యాషన్ ప్రో బైకు,ఉంచి దర్శన నిమిత్తం వెళ్లి వచ్చి చూడగానే గుర్తుతెలియని వ్యక్తులు తన యొక్క వాహనాన్ని అపహరించుకుపోయారని అతడు కన్నీరు మున్నీరయ్యాడు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై. పందిరి విష్ణు తెలిపారు.

## మహిళలు స్వయం శక్తితో పైకి ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నదని, ఇది మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. 2023- 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 2872 స్వ యం సహాయక సంఘాల మహిళలకు 11.38కోట్ల రూపాయలు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణంలో సుమారు 5 కోట్ల రూపాయలను స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగుమున్సిపాలిటీలలో ఇందిరమ్మ చీరల పంపిణీ సైతం చేపట్టడం జరిగిందని,సోమ, మంగళవారం వరకు వీటిని పంపిణీ చేయడం జరు గు తుందన్నారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు లక్ష్యాన్ని మించి 165 శాతం బ్యాంక్ రుణాలు అందించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇందిరా మహిళా చీరల పంపిణీలో భాగంగా నల్గొండ పట్టణంలో 20 వేల చీరలు పంపిణీ చేయనున్నారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడారు. కాగా పట్టణ స్థాయి స్లం ఫెడరేషన్ అధ్యక్షు రాలు జయమ్మ, లావణ్యలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,మెప్మా పీడీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

43 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఇ ఓ అశోక్, డీఎం అండ్ హెచ్ ఓ పి వెంకటరమణ, డీఎసచవతీతీచ మోహన్ బాబు, సిపిఓ కిషన్ నాయక్, సంక్షేమ అధికారులు దయానంద్ రాణి, శంకర్, నరసింహారావు, నరసింహ జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మాది రైతు పక్షపాత ప్రభుత్వం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తమది రైతు పక్షపాత ప్రభుత్వమని రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు . సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 8 కోట్ల రూపాయల విలువచేసే వ్యవసాయ యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. 2 లక్షల లోపు రుణాలున్న రైతులకు సంబంధించి 20 వేల కోట్ల రుణాలను రుణమాఫీ చేయడం జరిగిందని, అంతేకాక తాము అధికారంలోకి రాకముందు ఉన్న రైతుబంధును సైతం చెల్లించామని తెలిపారు .వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో వ్యవసాయ యంత్ర పరికరాల ను పంపిణీ చేయడం జరిగిందని, తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ యంత్ర పరికరాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో 8 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను సన్న, చిన్న కారు, మహిళా రైతులకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతున్నదని, తక్కిన వారికి 40 శాతం సబ్సిడీపై వీటిని అందజేస్తున్నామని ఆయన తెలిపారు .రాష్ట్రంలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేసిన జిల్లాలలో నల్గొండ జిల్లా రెండవ జిల్లా అని, సంక్రాంతి సందర్భంగా ఖమ్మం జిల్లాలో రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రిముందుగా వీటిని పంపిణీ చేశారని, అనంతరం నల్గొండలో పంపిణీ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ హయాంలోనే నాగార్జున సాగర్ మొదలుకొని , భాక్రా నంగల్ వరకు ప్రాజెక్టులను నిర్మించామని, రైతులు ధైర్యంగా ఉండాలని, ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని, తమది రైతు పక్షపాత ప్రభుత్వమని అన్నారు .గతంలో వైఎస్ఆర్ హయాంలో ఉచిత కరెంటు ఇచ్చామని, రైతులు, మహిళల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే తమ ధ్యేయమన్నారు. మహిళలకు ఉచిత బస్సు కింద ఆర్ టి సి కి పదివేల కోట్లను చెల్లించామని , 200 వందల యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు లో భాగంగా 50 లక్షల కుటుంబాలకు 5600 కోట్ల రూపాయల ను ఇవ్వడం జరిగిందని తెలిపారు. నల్గొండ పట్టణంలో ఎస్ఎల్బీసీ వద్ద నిర్మిస్తు న్న పెట్రోల్ పంపు ఏప్రిల్ లోపు ప్రారంభిస్తామని, అలాగే 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాలలో ఇవి ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు వారికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని , ప్రజాభవన్లో ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత కలెక్టర్ కు వాటిని పంపించి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కాగా సబ్సిడీ యంత్ర పరికరాల పంపిణీలో భాగంగా బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, సీడ్ కం ఫర్టిలైజర్ యంత్రాలు, పవర్ వీడర్లు,తదితర పరికరాలు ఉన్న జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# మహిళలను అన్ని రంగాలలో ముందుంచడమే ప్రభుత్వ ధ్యేయం



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మహిళలను అన్ని రంగాలలో ముందుంచడమే ప్రభుత్వధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూరు కేంద్రంలోని ఎల్.ఎన్. గార్డెన్ లో మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను శ్రీనిధి క్రింద 10 కోట్ల 48 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి ఒక లక్ష రూపాయలు లోన్ ద్వారా ఆర్థిక సహాయం అందచేస్తున్నమన్నారు. గత ప్రభుత్వ హాయంలో బతుకమ్మల చీరల పేరిట మహిళలకు నాసిరకం చీరలను పంపిణీ చేసిందని, నేడు ఇందిరమ్మ చీరలను సిరిసిల్ల నేత కార్మికుల చేత నాణ్యతతో రూపొందించామని, తద్వారా నేత కార్మికులకు నేత ఉపాధి కల్పించినట్లయిందని పేర్కొన్నారు. మోత్కూరు రోడ్లను తాను ఎమ్మెల్యే అయ్యాక నాణ్యతతో నిర్మించినట్లు, మోత్కూరు ను సుందరీకరణ చేయడమే తనముందున్న లక్ష్యమన్నారు. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మితమైన మోత్కూరు,గుండాల మధ్యలో ఉన్నట్టువంటి బిక్కేరు బ్రిడ్జి ని అతి తొందరలోనే రెండు వరుసలుగా మార్చి ఇబ్బందులు లేకుండా చేస్తానని, మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో,ప్రభుత్వ డిగ్రీకళాశాలను ఏర్పాటు చేస్తానన్నారు. మోత్కూరులో ఇందిరమ్మ ఇండ్లను మరి కొన్ని మంజూరు చేస్తానని , ప్రభుత్వ మంజూరు చేసిన వడ్డీ లేని 65 లక్షల రూపాయలు మహిళా సంఘాలు ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మహిళల దీవెనలతో మోత్కూరు మున్సిపల్ పరిధిలో ఉన్న 12 వార్డులకు 12 గెలిపించాలని, అందుకు మహిళలే ముందు వరుసలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ మనోహర, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, డి ఎం సి రమేష్ బాబు పబ్లిక్ హెల్త్ ఏఈ సురేష్, మున్సిపల్ ఏ ఈ సురేష్, ఆర్ పి లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నియమించిన నోడల్ అధికారులు సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు.సోమవారం అయన తన చాంబర్లో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.. రానున్న మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకుగాను 17 రకాల నోడల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా మ్యాన్ పవర్, శిక్షణ, బ్యాలెట్ బాక్స్ లు, ట్రాన్స్పోర్ట్, మెటీరియల్, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ పోస్టల్ బ్యాలెట్, హెల్ప్ లైన్, రిపోర్టులు తదితర అంశాలకు నోడల్ అధికారులను నియమించినట్లు చెప్పారు.నోడల్ అధికారులుగా నియమించిన అధికారులు వారికి సంబంధించిన అంశాలపై అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చిన వెంటనే అన్ని బృందాలు వారి పనులు ప్రారంభించాలని, ఇందుకుగాను ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు.

# నర్సరీ ప్రారంభం



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండలంలోని రాజుపేట తండా గ్రామ పంచాయతీలో సోమవారం ఆ గ్రామ సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి అధికారులతో కలిసి 2026-27 సంవత్సరానికి గాను టార్గెట్ 5000 మొక్కలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయరాజ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, పాలకవర్గ సభ్యులు, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు ఉన్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పరామర్శించారు సోమవారం ఆయన దిశదినకర్మ సరిపడ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తనతో కలిసిమెలిసి తిరిగిన చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ ,కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోట సురేష్ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, బో రెడ్డి మహిపాల్ రెడ్డి,పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, పెండెం శ్రీనివాస్ , , పెండెం పాండు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**చిట్యాల,మేజర్ న్యూస్:**



మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తుంది అని గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం నాడు చిట్యాల మున్సిపాలిటి కి సంబంధించిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కులను అందజేశారు..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, మారగోని ఆంజనేయులు, పందిరి శ్రీనివాసులు, జడల చిన్న మల్లయ్య యాదవ్, గుండెబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

## కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ వెంకటయ్య పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహణ



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జయ హై స్కూల్ నందు విద్యార్థులకు. పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన సీఐ వెంకటయ్య మాట్లాడుతూ అరైవ్ .. ఎలైవ్. రోడ్డు భద్రత కార్యక్రమం గురించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, అని విద్యార్థులు ,సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని . అతివేగంగా వాహనాలు, నడపడం వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది మరణిస్తున్నారు. దేశ రక్షణలో చనిపోయేవారి కంటే రోడ్డు ప్రమాదంలో మరణించిన వారే ఎక్కువగా ఉన్నారు. అని అన్నారు విద్యార్థుల. చిన్న వయస్సు లో బండ్లు (ఇవ్వద్దు) నడపొద్దు అని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కోరారు. విద్యార్థులు మీ యొక్క సేవింగ్ మనీతో మీ యొక్క తల్లిదండ్రులకు హెల్మెట్ గిఫ్ట్ ఇవ్వడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు . చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మీ కాలనీలో కానీ, మీ ఊర్లో గాని ఎవరికైనా చెడు అలవాట్లు ఉంటే వారికి ఇది తప్పు అని చెప్పాలి. ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ. విద్యార్థులు స్కూల్ కు వచ్చి పోయే సమయంలో. ట్రాఫిక్ సిగ్నల్స్ ను , రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి జీబ్రా లైన్ వద్ద రోడ్డు దాటడం మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటయ్య ,ఎస్సై లు సాయిరాం, శివతేజ జయ స్కూల్ ప్రిన్సిపల్, ఉపేందర్, శేఖర్ పాల్గొన్నారు.

## ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం



**కోదాడ, మేజర్ న్యూస్‌:** కోదాడ పట్టణం లో ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గం లో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, మాజీ సర్పంచ్ గా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యువత అభిమానం పొంది యువత చే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎర్నేని బాబు అభినందనీయులన్నారు.యువ సేన కేలండర్ తో పాటు నూతన సంవత్సరం లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎర్నేని బాబు కుసుమ దంపతులు, మాజీ కౌన్సిలర్ లు ఉన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో జాన్ పహాడ్ దర్గా ఉర్సుఉత్సవాలు



**పాలకీడు, మేజర్ న్యూస్‌:** పాలకవీడు మండలం జానపహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన అభివృద్ధి నిధులతో పనులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు స్థానిక సర్పంచ్ భూక్యా చరణ్ సింగ్ లు మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసి మాలోత్ మోతీలాల్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతోనే గతంలో కోట్ల రూపాయలు నిధులతో దర్గా వద్ద అభివృద్ధి చేశామని ఇప్పుడు కూడా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన అభివృద్ధి నిధులతో పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నీమానాయక్, కవితకిరణ్ , సైద నాయక్, మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు మీసాల ఉపేందర్, దర్గా ముజావర్ జానీ,నాయకులు వెచ్చాల శ్రీకాంత్,భూక్యా నాగరాజు, రాము సైదులు మల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

## కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం..



**నూతనకల్, మేజర్ న్యూస్‌:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు.మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తలపెట్టిన జీపు జాత సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు,వేల్పుల వెంకన్న,బొజ్జ శీను,అంజపెల్లి లక్ష్మయ్య, పులసరి వెంకటముత్యం,కందాల కృష్ణారెడ్డి,కొల్లు జనార్దన్ రెడ్డి, రామసాని సుదర్శన్ రెడ్డి,సామ శ్యాంసుందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించడమే లక్ష్యం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించడమే లక్ష్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఉప చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి లు అన్నారు సోమవారం పట్టణ కేంద్రంలోని స్థానిక బి ఆర్ కే వివాహ వేడుకల మందిరంలో పుర కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని 6 మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఏఎంసీ చైర్మన్,వైస్ చైర్మన్ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు.కార్యక్రమంలో పుర మేనేజర్ శ్రీధర్ రెడ్డి,మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఈనెల 23 నుండి వరకు జరగబోవు బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఆలయ చైర్మన్ వారాల రమేష్, దేవాలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ ఈవో మోహన్ బాబు, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



**మోత్కూర్, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంపై రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు సోమవారం బీసీ జేఏసీ నాయకులు స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అనేక మాయమాటలు చెప్పి, నేడు స్థానిక ఎన్నికల్లో 34 శాతమే కల్పించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రభుత్వంపై వ్యతిరేకత చూపడంతోపాటు, జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి సత్తా చాటుతామని హెచ్చరించారు. ఆర్టికల్ 18 ప్రకారం వారసత్వ బిరుదులు తెంపుతామని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ జేఏసీ నాయకులు కలిమెల నర్సయ్య, జంగ శ్రీను, పోచం సోమయ్య ,బయ్యని పిచ్చయ్య, ఎడ్ల నరేష్, పొన్నెబోయిన రమేష్, గజ్జి మల్లేష్ , ముత్తినేని తిరుమలేష్ , అన్నందాసు విద్యాసాగర్, మొరిగాల శ్రీను, అన్నెపు సత్యనారాయణ,బత్తిని ప్రభాకర్, బిరుదు శ్రీనివాస్, బుర్ర వెంకన్న పాల్గొన్నారు.

## సట్టు తిరుమలేష్‌కి పరామర్శ



**రాజపేట,మేజర్ న్యూస్:** రాజపేట మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్?కి ఇటీవల ప్రమాదవశాత్తు చేతులకు మంట అంటుకుని తీవ్ర గాయాలవ్వగా విషయం తెలుసుకు డీసీసీబీ మాజీ చైర్మన్,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం తిరుమలేశుని పరామర్శించి. ప్రమాద జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి సంబంధించి పలు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, బీఆరచవతీతీచస్ మండల మహిళ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గుంటి కృష్ణ,గుర్రం నర్సింహులు, వరుణ్ రమేష్, కటకం వెంకటేష్ మరియు మదర్ డైరీ డైరెక్టర్, సర్పంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని మాడ్గులపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచులకు పూలమాలలు వేసి సన్మానించి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు పల్లెల అభివృద్ధికి ప్రజలసంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా అమలుచేసి అర్హులైనపేదలకు అందించేందుకు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంగీత ఏపీఓ శ్రీనివాసరెడ్డి ఈసీ రూపవాత్. బాలునాయక్, హౌసింగ్ ఏఈ సౌమ్య ,మాడ్గులపల్లి మండల గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు షేక్ ఖాసిం, సంకేపల్లి శ్రవణ్ రెడ్డి, సయ్యద్ ఇస్రత్, చౌగాని రామయ్య, మోదుగు నాగేందర్ రెడ్డి, బీరెల్లి సతీష్ రెడ్డి, పూసపాటి నరేష్, ఎస్ కార్తీక్, మహమ్మద్ వారిస్, నన్నెబోయిన అశోక్, నీలకంఠం సంతోష్ కుమార్, బొల్లెపల్లి సురేష్, నంద్యాల వనకర్ యారగోని సైదులు, షేక్ బషీర్, గుండగొని జానయ్య, ముదిమాణిక్యం అన్నపూర్ణ, దేవరకొండ రాధ, షాకిరబేగం, కందుల కావ్య, మునగాల భబిత, సునీత లతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల పరిశీలన



**దేవరకొండ, మేజర్ న్యూస్ః** దేవరకొండ మునిసిపల్ కార్యాలయం నందు 2వ మునిసిపల్ ఎన్నికలకు సంబందించి సోమవారం డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ రమణా రెడ్డి నామినేషన్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఎన్నికలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ రాజు, రెవిన్యూ ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, మునిసిపల్ మేనేజర్ అర్చన, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలోనీ సీతానగరం తండా నుండి 50 మంది వివిధ పార్టీల నుండి సోమవారం బీఆరచవతీతీచస్ పార్టీలో చేరారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బోల్లం మల్లయ్య యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు.ముఖ్యంగా బీఆరచవతీతీచస్ ప్రభుత్వం అందించిన రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను కొనసాగిస్తలేదని, కాంగ్రెస్ పార్టీకి ప్రజా సమస్యల పరిష్కారం కంటే వారికొచ్చే కమీషన్ల మీదనే ఎక్కువగా దృష్టిపెడుతున్నారని పేర్కొన్నారు.గతంలో ఈప్రాంతంలో బీడుభూములు ఎక్కువగా కనిపించేవని కానీ తెలంగాణ రాష్టం ఆవిర్భవించి కేసీఆర్ ముఖ్య మంత్రి అయిన తర్వాత ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేశారని, మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పాలన రాగానే మళ్లీ పాత రోజులే కనిపిస్తున్నాయని తెలిపారు. అందుకే పాలన చేసే వారికి ప్రజల పట్ల ప్రేమ ఉండాలని కేసీఆర్ కి అలాంటి ప్రేమ ఉందీ కాబట్టే ఎవరు అడగకున్నా ప్రజలకు అవసరమయ్యా ప్రతిపని చేశారని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి కి అలాంటిదేది పట్టింపులు లేవని అందుకే రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో ఇలా తయారయ్యిందని అన్నారు. రాష్టానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీరచవతీతీచస్ పార్టీనీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు తొగరు రమేష్, సుంకరి అజయ్ కుమార్, కందిబండ సత్యం, ఉపేందరు, తదితరులు పాల్గొన్నారు.

## బాణాల వెంకట్ రెడ్డికి నివాళులు



**నూతనకల్, మేజర్ న్యూస్ః** మండల కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయ కులు బాణాల వెంకటరెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి మండలానికి చెందిన పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, బిఆర్ఎస్పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుముగుల్ల వెంకన్న గౌడ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు వీరమల్ల యాదగిరి,వార్డు సభ్యులు దానబోయిన గోవర్ధన్, సంగినేని సురేందర్,నాయకులు దేవి రెడ్డి మల్లారెడ్డి, మూరగుండ్ల, సైదులు,రవీందర్ రెడ్డి,సంపత్ రెడ్డి,సత్తిరెడ్డి,లింగారెడ్డి,ఉపేందర్ రెడ్డి,బాజీ,మహేష్,సంపత్ రెడ్డి, లింగయ్య,నరేష్,అనిల్,కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,అంజపల్లిలక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి బొజ్జ శ్రీనివాస్,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య,దేశోదు మధు,మున్న అశోక్,బాణాల చంద్రారెడ్డి,పెద్దింటి వెంకట్ రెడ్డి, పందిరి రామ్ రెడ్డి ఉన్నారు.

## పాలకీడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నిమా నాయక్



**పాలకీడు, మేజర్ న్యూస్ః** పాలకవీడు మండల సర్పంచ్ ల ఫోరం ఎన్నికను సోమవారం జానపహాడ్ దర్గా వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ నరసింహ రావు,మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసిలు మాలోత్ మోతీలాల్ నాయక్ పిడమర్తి రాజు, మాజీ ఎంపీటీసీ మీసాల ఉపేందర్ లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులు : రమావత్ నీమా నాయక్,ప్రధాన కార్యదర్శి: గుత్తికొండ భూపాల్ రెడ్డి , ఉపాధ్యక్షులు: మునగాల వరలక్ష్మి , సహాయ కార్యదర్శి: పెరుమల్ల సురేష్,కోశాధికారి: యాతం శ్రీనివాస్లను హాజరైన 21 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బుజ్జి మోతీలాల్ నాయక్,భూక్యా చరణ్ సింగ్, కవిత కిరణ్, సుశీల ఏసు, లక్ష్మి సైధా, పల్లి సుజాత, గణపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పల్లె సమరంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఎన్నిక కావడం శుభ పరిణామని భారాస మండల కమిటీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో, మండల కమిటీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో భారాస పార్టీ గెలుపొందిన గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించినట్లయితే, భవిష్యత్తులో ఉన్నత పదవుల్లో రాణిస్తారని అన్నారు. గ్రామాల్లో ప్రజలకునిరంతరం అందుబాటులో ఉంటూ,మౌలిక వసతులను కల్పించుటలో ముందుండాలని సూచించారు.కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పూర్వ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, పూర్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట కృష్ణ,ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, యాట యోగానందం,రిక్కల భాస్కర్ రెడ్డి, పుర కమిటి కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, పూర్వ కౌన్సిలర్ తాడూరి పరమేష్, గ్రామ సర్పంచులు సమిరెడ్డి భారతమ్మ- జనార్ధన్ రెడ్డి, సుర్వి మల్లేశం గౌడ్, గుండెబోయిన శిరీష- ఇస్తారి యాదవ్,అన్యాలపు నరేష్ ముదిరాజ్, కాకి శ్రీలత-సుందర్ ఉప సర్పంచులు బోయిని లింగస్వామి, సుర్కంటి శ్రీధర్ రెడ్డి, కందగట్ల సురేందర్ రెడ్డి, కరంటోత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు



**దేవరకొండ, మేజర్ న్యూస్ః** దేవరకొండ మున్సిపాలిటీ ,నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో మెప్మా పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు కార్యక్రమం మునిసిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించడం జరిగింది. దేవరకొండ మున్సిపాలిటీలో మొత్తం 286 సంఘాలకు 95 లక్షల 50 వేల 842 రూపాయల చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ డి ఓ రమణా రెడ్డి , మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమిషనర్ వై. సుదర్శన్,, మాజీ కౌన్సిలర్ భూదేవి, మునిసిపల్ ఏఈ రాజు , టీఎంసీ జగమంతు, టి. ఎల్. ఎఫ్. అధ్యక్షురాలు జాగృతి, ఆర్పీలు,ఓబి మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు చీరెలు పంపిణీ



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్ అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు.శ్రీనివాస్ మాట్లాడుతూగ్రామ అభివృద్ధి తో పాటు హెల్త్ సబ్ సెంటర్ల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అనంతర ప్రభుత్వ నుంచి వచ్చిన యూనిఫామ్ లను ఆశా వర్కర్లకు అందజేశాడు.ఈ కార్యక్రమం లోపంచాయతి కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఉపసర్పంచ్ బొమ్మ కంటి కవిత, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు.. నెమ్మాని సందీప్, బంటు సైదులు, దొంతగాని రేణుక, మామిడి పద్మ, అయిత బోయిన సతీష్, వీరబోయిన ఉపేంద్ర రవి, మీసాల శివరామకృష్ణ,బొల్లెద్దు లావణ్య, ఏఎనచవతీతీచంలు సుభద్ర,లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ పి మధు, ఆశా వర్కర్లు కవిత,సుజాత,రజిత,పార్వతమ్మ పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్‌పై దాడులు

**మాధవరం గ్రామంలో బీఆర్ఎస్ వార్డు మెంబర్ గడ్డివాము దగ్ధం**
**-దగ్ధమైన గడ్డివామును పరిశీలించిన కోదాడ**
**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాలమండలం మాధవరం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ వార్డు బీఆరచవతీతీచస్ అభ్యర్థిగా మున్నా లింగయ్య పోటీ చేసి ఘన విజయం సాధించడంతో పాటు, గ్రామ సర్పంచ్ స్థానం కూడా బీఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇటీవల లింగయ్య తమ పశువుల కోసం సేకరించుకున్న గడ్డివామును ప్రత్యర్థులు రెండు రోజుల క్రితం పెట్రోల్ పోసి దగ్ధం చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన దగ్ధమైన గడ్డివామును సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాటల్లాడుతూ ,నియోజకవర్గశీలోని మెజార్టీ స్థానాల్లో బీఆరచవతీతీచస్ పార్టీ గెలుపొందడంతో జీర్ణించుకోలేని ప్రత్యర్థులు అప్పటి నుంచి గ్రామాలలో పలు రకాల కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.నియోజకవర్గంలో బీఆర్ ఎస్ దిమ్మలు పగులకొట్టడం, శ్రేణులపై వ్యక్తిగత దాడులు చేయడం, కార్యకర్తలకు ఆస్తి నష్టం చేయడం వంటి అనేకంగా జరుగుతున్నాయని ఇదంతా స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతోనే అయితున్నాయని దీనికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు.ఈ ఘటనలలో ఇప్పటివరకు స్థానిక పోలీసులు నిందితులను గుర్తించకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందన్నారు. పోలీసులు తమ విచారణలో జాప్యం చేయడం చూస్తుంటే, అధికార పార్టీ నాయకులకు స్థానిక పోలీసులు ఎలా వత్తాసు పలుకుతున్నారో స్పష్టంగా అర్థమవుతోందని విమర్శించారు.నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అరాచకాలను ప్రోత్సహిస్తూ పోలీసులకు అండగా నిలుస్తున్నారని, అందువల్లే ఇటువంటి దాడులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. నిందితులను గుర్తించినప్పటికీ పోలీసులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి, గడ్డివాము దగ్ధానికి కారణమైన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్:** తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మలరామారం ఆర్ ఐ కొండం వెంకట్ రెడ్డిని సోమవారం బొమ్మలరామారం మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భువనగిరి యాదాద్రి జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల రెవెన్యూ ఉద్యోగస్తులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు రెవెన్యూ ఉద్యోగులకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుందని తనను రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారని తెలిసిన వెంటనే బొమ్మలరామవరం మండల రేషన్ డీలర్లు వచ్చి తనకు సన్మానం చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అందరి ఆకాంక్ష మేరకు సమన్వయంతో ప్రజలకు రెవిన్యూ పరంగా సేవలు చేయడమే తన లక్ష్యమని ప్రజలకు సేవలు అందించినప్పుడు పదవులు వాటంతల అవే వస్తాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బొమ్మలరామారం ఆర్ఐగా పనిచేస్తున్న వెంకట్ రెడ్డికి మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షులు ధీరావత్ దశరథ నాయక్ కార్యవర్గ సభ్యులు తాడెం ఆంజనేయులు, బేతాళ శ్రీనివాసులు, దోకురి జంగయ్య శివకుమార్, ఠాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో వీధి లైట్లు ప్రారంభం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధుల నుండి రూ.3 లక్షల వ్యయంతో మంజూరైన నూతన వీధి లైట్లను మునుగోడు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో వీధి లైట్ల లేక పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎమ్మెల్యే ఇటీవల ఎంఎలచవతీతీచ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.వెంటనే స్పందించిన ఎంఎలచవతీతీచ పట్టణ ప్రజల భద్రత, రాత్రి వేళ రాకపోకలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా వీధి లైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే చొరవ తీసుకొని నిధులు మంజూరు చేశారని తెలిపారు.అభివృద్ధి పనులకు ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు జిట్టగోని యాదగిరి, పందుల భాస్కర్,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిరియాల వెంకన్న,మాజీ సర్పంచులు పందుల నరసింహ,పాలకూరి యాదయ్య, ఎండీ అన్వర్,దుబ్బ రవి, బీసం గంగరాజు,యాసరాణి సైదులు, మార్నేని గ్రిగోరీ,పందుల గంగాధర్,దుబ్బ ప్రభాకర్, కాటం వెంకన్న, పందుల లింగస్వామి, యాసరాణి దినేష్, జిట్టగొని సైదులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అడిషనల్ సెక్రటరీగా వాంకుడోతు సైదా నియామకం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం లచ్యా తండా స్థానికులు వాంకుడోతుసైదా విద్యాశాఖ అడిషనల్ సెక్రటరీగా నియామకం అయిన సందర్భంగా వారిని మండల విద్యాశాఖ మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ శాలువా,పూల మాలతో సన్మానించి అభినందించారు. అనంతరం టీఎస్ యుటి ఎఫ్ మండల కమిటీ మండల ప్రధాన కార్యదర్శి జి.వెంకటరెడ్డి ,సంఘం జిల్లా కార్యదర్శి కి.బాల సైదిరెడ్డి. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ ఆర్?. రవీందర్,సిఆర్పీ రామకృష్ణ లు వారిని శాలువాతో సన్మానించారు .

## పీఎంశ్రీ ప్రభుత్వ బడి కాలమానిని ఆవిష్కరణ




**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2026 ప్రభుత్వ బడి క్యాలెండర్ ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ఆవిష్కరణ చేసి , మాట్లాడినారు. గత విద్యా సంవత్సరం నుండి పీఎం శ్రీ ప్రభుత్వ బడి ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, బెస్ట్ యాక్టివిటీస్ ప్రాక్టీస్ పాఠశాలగా జిల్లాస్థాయిలో ఖ్యాతి గడించడం జరిగిందని తెలియజేసినారు. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా సెలవులు ,పరీక్షలు షెడ్యూలు, పాఠశాల కార్యక్రమాల వివరాలతో కూడిన క్యాలెండర్ రూపొందించి ప్రతి విద్యార్థికి అందించడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థి , క్యాలెండర్ స్పాన్సర్ డాక్టర్ పి . నంద కిశోర్, శ్రీనివాస చిల్డ్రన్ అండ్ డయాబెటిక్ క్లినిక్ కోదాడ, తను చదివిన పాఠశాల విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని, భవిష్యత్తులో పాఠశాల విద్య అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఎమ్మెల్యేను కలిసిన బోడ స్వామి



**మునుగోడు,మేజర్ న్యూస్:** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రియతం ఆధ్వర్యంలో సోమవారం కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ ముఖ్య అతిథిగా హాజరై ఎస్సీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సామాజిక ఆర్థిక అభివృద్ధికితీసుకోవాల్సిన చర్యలపై సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా గుజరాత్ శాసనసభ్యులు జిగ్నేశ్ మేవానీ మాట్లాడుతూ దళిత ఉద్యమాలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణపై తన అనుభవాలు, సూచనలు సభ్యులతో పంచుకున్నారు.అనంతరం నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం బోడ స్వామి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గాల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలకు జిగ్నేశ్‌మేవానీ చేస్తున్న సేవలుప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలంగాణరాష్ట్రంలో ఎస్సీకార్పొరేషన్ ద్వారా అమలవుతున్న పథకాలను మరింత సమర్థవంతంగా ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దళితుల అభివృద్ధికి కొత్త దిశలు చూపాలని అభిప్రాయపడ్డారు.

## వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు..



**నూతనకల్,మేజర్ న్యూస్:** అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు బాణాల వెంకటరెడ్డి మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడి సోమన్న, కార్యదర్శి కోమటిరెడ్డి అనంతరెడ్డి లు అన్నారు. సోమ వారం మండల కేంద్రానికి చెందిన బాణాల వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వెంకట్ రెడ్డి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బండపల్లి వెంకటేశ్వర్లు మట్టపల్లి అంజయ్య, ఎస్ కె మదార్,కనుమంతరెడ్డి భాస్కర్ రెడ్డి,దొంతమల్ల రాములు ఉన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి




చింతపల్లి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని చింతపల్లి ఎస్సై ముత్యాల .రామ్మూర్తి వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం మల్లారెడ్డిపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు.. ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# స్కాములతో నిండిపోయిన కాంగ్రెస్ పార్టీ

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఈ సందర్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దిమ్మెలు కూలగొట్టే దమ్ము రేవంత్ రెడ్డి కి లేదు. కాంగ్రెస్ పార్టీ సీఎం లా కాకుండా టీడీపీ పార్టీ సీఎం లా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం నీ గురువు చంద్రబాబు వల్లే కాలేదు.నీవల్ల అవుతుందా.. ఎప్పుడు ఊడిపోతుందో తెలియని పదవి నిది అంటూ సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు గుప్పించారు.టిడిపి పార్టీని పొగుడుతున్న సీఎంరేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ స్పందించాలి.ముఖ్యంగా రాహుల్ గాంధీ స్పందించాలి... ఆనాడు ఎన్టీఆర్ కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకంగానే టిడిపి పార్టీని తేవడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ఆ పార్టీ ఎదగాలి అని చూస్తున్నారు. అంటే కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి అని అర్థం.మహనీయుడు ఎన్టీఆర్ ఏ చెప్పారు. చంద్రబాబు డేంజర్ పొలిటీషన్ అని టిడిపి, బీజేపీ, కాంగ్రెస్ మూడు పార్టీలు కూడా తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న, చంద్రబాబు, మోడీ, రేవంత్ రెడ్డి నేడు వీళ్లే పాలకులయ్యారు. అందుకే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వెనుకబడింది. మంత్రుల మధ్య వాటాలు కుదరక పంచాయతీ పెట్టుకుంటున్నారు. ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా, తప్పుడు కదరాలని ప్రజల్లోకి కొందరు తీసుకువెళుతున్నారు. మహిళా ఐపీఎస్ అధికారుల పట్ల తప్పుడు కథనాలు మొదట ప్రచురించిన వారిని వదిలేసి,, మరొకరిపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కూడా కాదు. సిపిఐ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తే సిపిఐ నాయకులే



నవ్వుకుంటున్నారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన కామ్రేడ్లు ఇలాంటి చిత్రమైన నాయకుల్ని సభలకు పిలవడం విచిత్రంగా ఉందని అన్నారు. స్థానిక మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి నీటిపై సరైన అవగాహన లేదు. న్యాయబద్ధంగా రావలసిన నీటిపై పోరాటం చేయలేకపోతున్నారు. మున్సిపాలిటీ ఎలక్షన్లో, గ్రామపంచాయతీ ఎలక్షన్ లాగానే బిఆరచవతీతీచస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతోంది. ప్రజల్లో అధికార కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత మొదలైంది మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై కాంగ్రెస్కి చిత్తశుద్ధి లేదు.గతంలో జరిగిన అభివృద్ధిని చూపిచ్చుకుంటూ రోజులు గడుపుతున్నారు ఈ కార్యక్రమంలో దొండపాటి అప్పిరెడ్డి నాగెండ్ల శ్రీధర్ మాజీ మున్సిపల్ చైర్మన్ జయ బాబు ఇంజమూరి రాములు గుర్రం మార్కండేయ చిత్తలూరు సైదులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల అందజేత




**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు శాఖ గ్రంథాలయానికి కాంపిటేటివ్ పుస్తకాలను అందజేయడం హర్షణీయం అని ఇంచార్జి లైబ్రేరియన్ ముషం యుగంధర్ అన్నారు.మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) ఉపాధ్యాయురాలు ఎన్. ఇందిరా దేవి సోమవారం రూ.5,000 విలువ గల కాంపిటేటివ్ పుస్తకాలను శాఖ గ్రంథాలయంలో విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే పాఠకులు అవసరమైన విజ్ఞాన వనరులు అందుబాటులో ఉన్నాయని, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.అనంతరం ఇందిరా దేవి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో ప్రతిభకు కొదవ లేదని, సరైన మార్గనిర్దేశం మరియు మంచి పుస్తకాలు లభిస్తే వారు ఏ స్థాయికైనా ఎదగగలరని పేర్కొన్నారు. పోటీ పరీక్షలపై చిన్న వయసులోనే అవగాహన పెంపొందితే భవిష్యత్?లో లక్ష్య సాధన మరింత సులభమవుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, ఉపాధ్యాయులు సంద బాబురావు,ఎంఆర్పి సిబ్బంది, దివ్యశ్రీ,లైబ్రరీ రికార్డ్ అసిస్టెంట్ వసీం అక్రమ్, పార్ట్ టైమ్ వర్కర్ పందుల అశోక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలను మానుకోవాలి

### మాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య

**మిర్యాలగూడ (మాడ్గులపల్లి), మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేసే కార్యకర్తలను దూరం చేసి పార్టీ ప్రతిష్టను భంగం కలిగించే చర్యలను మానుకోవాలని మాడ్గులపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన గ్రామశాఖ అధ్యక్షుడు, గ్రామపంచా యతీ సర్పంచ్ లు వ్యక్తిగత కారణా లతో మాజీ సర్పంచ్ ను అయిన తనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటిం చడం వీరి అవకాశవాదానికి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి తనను సస్పెండ్ చేసే అధికారం గ్రామ శాఖఅ ధ్యక్షునికి, గ్రామ పంచాయతీ సర్పంచ్ కు లేదని,నేను సర్పంచ్ గా పనిచేసిన ప్పుడుమీరుఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. కరుడుగట్టినకాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ఆకాంక్షించి పార్టీ కోసం కష్టపడి పని చేసే వ్యక్తుల ను వార్డు సభ్యులుగా పోటీలో నిలిపేందుకు ఎంపిక చేసి సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం చిత్తశుద్ధితో పని చేసిన తనను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్, గ్రామపంచాయతీ సర్పంచ్ ఆరూరినరేష్తోకలిసి ప్రకటించడాన్నిమాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య తీవ్రం గా ఖండించారు. తనను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే స్థాయికానీ అధి కారం గాని ఎరుకల వెంకన్నకు లేదని ఆయన అన్నారు. తాను గ్రామపంచాయతీ సర్పంచ్గా పని చేసినప్పుడు కనీసంకాంగ్రెస్పార్టీలో సభ్యత్వంలేని వ్యక్తులు తమస్వప్రయోజనాలకోసం కాంగ్రెస్ పార్టీ ని కన్నతల్లిలా భావించే తనను సస్పెండ్ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సర్పంచ్ అభ్యర్థి ఎంపిక విషయంలోకనీసంగ్రామశాఖసమావేశాన్ని ఏర్పాటు చేయలేని స్థితిలో ఉన్న గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న నిత్యం పార్టీ అభివృద్ధి కోసం కోసం పనిచేస్తున్న కొందరిపై అక్కసుతో కక్షసాధింపు చర్యలకు పూనుకోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రమ శిక్షణ కలిగిన చురుకైన నాయకుడిగాఎదుగు తున్న తనపై అక్కసుతో వ్యక్తిగత కక్షతో పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాడ్గులపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రతి విషయాన్నిజిల్లాపార్టీనాయకుల దృష్టికి ఎప్పటి కప్పుడు తీసుకెళ్తున్నవిషయాన్ని జీర్ణించుకోలేక గ్రామశాఖ అధ్యక్షుడు ఇలాంటి నీతిమాలిన చర్యలకు పూనుకున్నాడని ఆరోపించారు.గతంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థికి కాకుండా ప్రత్యర్థికి సహకరించి ఓట్లు వేయించి న చరిత్ర మీది కాదా అని ఆయన ప్రశ్నించారు. మొన్న జరిగిన గ్రామ పంచాయతీ



ఎన్నికలలో సైతం తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సర్పంచ్ గా పోటీలో ఉంటే కనీసం తమ సామాజిక వర్గం ఓటర్ల దగ్గరికి వెళ్లిఓట్లు అడగని గ్రామ శాఖఅధ్యక్షుడు వెంకన్న నైతిక బాధ్యత వహిం చి వెంటనే కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ పదవికి రాజీనామా చేసి తనపై మోపిన నిరాధారమైన ఆరోపణలను రుజువు చేయాలని, లేకుంటే బేషర తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలోముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాలను ప్రతిపేదవానికిఅందించేందుకుమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ లోనే ఉండి పనిచేస్తామని ఆయన అన్నారు. ఇలాంటి చౌక బారు ఆరోపణలకు ఉడుత ఊపులకు అదిరేది బెదిరేది లేదన్నారు.

## సహాయ వంటమనిషి పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం



**నేరడుగొమ్ము, మేజర్ న్యూస్ :** నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ (టీజీఎస్) బాలికల హాస్టల్ లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్ట్ నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ ఒక ప్రకటనలో తెలిపారు.వయస్సు 18 నుంచి 40 సంవత్సరాలలోపు ఉండి 7 వ తరగతి ఉత్తీర్ణత కలిగి వంట చేయడంలో అనుభవం ఉన్నవారు అర్హులు.అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన పత్రాలతో సహా కేర్ టేకర్ (మోడల్ స్కూల్ హాస్టల్ నేరడుగొమ్ము)జ్యోతికి జనవరి 19 నుంచి 22 లోపు అందజేయగలరని సూచించారు.

## లా, ఫార్మసీ కాలేజీల ఏర్పాటు విద్యార్థుల ఉద్యమ ఫలితం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నూతనంగా లా, ఫార్మసీ కాలేజీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో యూనివర్సిటీలో విద్యార్థులు సోమవారం నాడుసీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంజియూ బిఆర్ ఎస్ వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ, ఇది పూర్తిగా విద్యార్థుల ఉద్యమాల ద్వారానే సాధ్య మైన చారిత్రక విజయం అని పేర్కొన్నారు.గత దశాబ్దాలుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో లా, ఫార్మసీ కాలేజీల కోసం విద్యార్థులు నిర్వహించిన ధర్నాలు, నిరసనలు, పోరాటాల ఫలితంగానే నేడు ఈ నిర్ణయం వచ్చిం దని ఆయన అన్నారు.విద్యార్థుల ఐక్యత, నిరంతర ఉద్యమ స్ఫూర్తి వల్లనే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి ఈ విజయం సాధ్యమైందని, ఇది యూనివర్సిటీ చరిత్రలో విద్యార్థి ఉద్యమాల గెలుపుగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ మోహన్ శంకర్ మల్లేష్ పాల్గొన్నారు.

# సిఐను కలిసిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి పంతంగి గ్రామ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు స్థానిక సీఐ మన్మథ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా సీఐ మన్మథ కుమార్ తో, గ్రామఉపసర్పంచ్ బోయ సదానందం గ్రామంలో యువత మాదక ద్రవ్యలకు బానిస అవుతున్నారని తెలిపారు.గ్రామ పంచాయతీ ఆవరణలో మాదక వినియోగాలపై సేవించడం వల్ల కలిగే నష్టాల గురించి వివరిస్తూ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సిఐని కోరారు.కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి,బండ శేఖర్,గుండె పురం ప్రతిభ-నరేష్,గాడ్డుల శ్వేత-ప్రవీణ్, బొమ్మని రాజశేఖర్, బాతరాజు వెంకటేష్ పాల్గొన్నారు.



# ఆశావాహుల మధ్య రసవత్తర పోరు

**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన కౌన్సిలర్ రిజర్వేషన్ల తో కొందరి ఆశావాహుల ఆశలు గల్లంతయ్యాయి. ముఖ్యంగా కౌన్సిలర్ స్థానాల లో 15కుగానూ మూడే జనరల్ కావడంతో ఆశావాహుల మధ్య అధికార, ప్రతిపక్ష పార్టీల్లో తీవ్ర పోటీ నెలకొంది. అప్పటికే ఆ స్థానాలపై కన్నేసిన ఆశా వాహులను ఒప్పించి మెప్పించి బరిలో దిగేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక ఛైర్మన్ విష?యానికొస్తేఅధికార పార్టీలో చైర్మన్ అభ్యర్థిత్వం కోసం ఒక సీనియర్ నేత, ఒక యువ నేత మధ్య గట్టి పోటీ నెలకొంది. మంత్రి ఉత్తం అండదండలు నాకంటే నాకే ఉన్నాయంటూ ఇరువురు ప్రచారం చేసుకుం టున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ సహితం గతంలో చేజిక్కించుకున్న నేరేడుచర్ల మున్సిపాలిటీని తిరిగి కైవసం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు ముమ్మ రంగా సాగుతున్నాయి. చైర్మన్ పదవి కోసం జనరల్ స్థానంలో అధికార పార్టీకి ధీటైన అభ్యర్థులను ఇప్పటికే ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది.చైర్మన్ పదవి ఈసారి కచ్చితంగా బీసీకే వస్తుందని ఆశతో ఉన్న బీసీ నేతలు చైర్మన్ గిరి జనరల్ కు రావడంతో జనరల్ స్థానంలో అగ్రకులాలపోటీ అధికంగా ఉండడంతో కనీసం వైస్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తు న్నారు. ఎన్నో ఏండ్లుగా రాజకీయాల్లో తిరుగుతూ, రాజకీయాల మీద ఆసక్తితో మున్సిపల్ కౌన్సిలర్గా అవకాశం దొరికితే నిలబడాలని ఉవ్విళ్లూరుతున్న ఊరిన పురుష నాయకులు రిజర్వేషన్లలో అధిక భాగం మహిళల కేటాయించ




డంతో భార్యలను బరిలో దింపలేక పోటీ చేయాలన్న కోరికను చంపుకోలేక డోలాయమానంలో పడ్డారు.బి ఫామ్లు ఇస్తేనే ఆయాపార్టీలో మద్దతు అభ్య ర్థులకు ఉంటున్న నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీల ఆశావాహులు వారి అధినాయకత్వం నుంచి ఎవరికి వారే తీవ్ర ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తు న్నారు. పోటీలో నిలబడే అభ్యర్థులు వారి విజయవకాశాలు ప్రజలే నిర్ణయిం చాల్సి ఉన్న , ప్రస్తుత ఎన్నికల పరిస్థితులు డబ్బు చుట్టూ తిరుగుతున్న నేపథ్యం లో ఎవరికి అవకాశాలు లభిస్తాయో , ఎవరు విజేతలుగా నిలుస్తారోనోటిఫికేషన్ వెలువడిన తర్వాత అంచనా తెలిసి అవకాశం ఉంది.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### -పాల్గొన్న జూకంటి ప్రవీణ్, బుడిగె పెంటయ్య గౌడ్



**రాజపేట,మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను సోమవారం రాజాపేట తహసీల్దార్ ప్రదీప్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సూర్య దినపత్రిక ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ముందు ముందు సమా జానికి ఉపయోగపడే వార్తలను, కథనాలను అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సూర్య విలేకరి మీస వెంకటేశం, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రవణ్కుమార్, జూకంటి జానకిరాములు పాల్గొన్నారు.

## సమ్మక్క- సారలమ్మలను దర్శించుకొన్న ఎమ్మెల్యే



**దేవరకొండ, మేజర్ న్యూస్:** ములుగు జిల్లా మేడారంలో గిరిజన వనదేవతలు సమ్మక్క- సారలమ్మ తల్లులను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి అమ్మవార్లను ఎమ్మెల్యే బాలు నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించి, దేవరకొండనియోజక వర్గ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మ వార్లను ప్రార్థించారు. అనంతరం మేడారంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలేష్ను పరామర్శించిన జూకంటి



**రాజపేట, మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు చేతులకు మంటలు అంటుకుని కాలిన గాయాలతో బాధపడుతున్న బీఆస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ సోమవారం రాజపేటలో ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద ఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకొని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేశం, బీఆరచవతీతీచస్ నేతలు జూకంటి జానకి రాములు,దగ్గుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**హుజూర్ నగర్, మేజర్ న్యూస్:** దినపత్రిక సూర్య క్యాలెండర్ ను సోమవారం హుజూర్ నగర్ తహసీల్దార్ బండ కవిత తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సూర్య దినపత్రిక ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ముందు ముందు సమాజానికి ఉపయోగపడే వార్తలను,కథనాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య విలేకరి లు ఒగ్గు విశాఖ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ సర్పంచ్ , తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల (ప్రవేశాల) కార్యక్రమం సోమవారంజరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ రెహానా బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేరడానికి కావలసిన దర ఖాస్తు ప్రక్రియను, ప్రభు త్వం కల్పిస్తున్న ఉచిత విద్య, నాణ్యమైన వసతుల గురించి వారు వివరిం చారు. ముఖ్యంగా జనాబ్ రహీమ్ మౌలానా సాహెబ్, జనాబ్ నైమతుల్ల సాహెబ్, జనాబ్ షేక్ అక్బర్ మౌలానా సాహెబ్, జనాబ్ షేక్ మహమ్మద్ మౌలానా సాహెబ్, మరియు జనాబ్ షేక్ మౌలానా షా సాహెబ్ హాజరై అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించారు.మైనారిటీ విద్యార్థులు గురుకులాల్లోని విద్యా ప్రమాణాలను సద్వినియోగం చేసుకోవాలని, బాలికా విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## శ్రీ భక్త మార్కండేయ జయంతి కరపత్రాల ఆవిష్కరణ



**రాజపేట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాల యంలో ఈ నేల 21న నిర్వహించే శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవ కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆడపు శ్రీశైలం లు ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ శ్రీభక్త మార్కండేయ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలను గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, సహాయ కార్యదర్శి బల్ల కృష్ణ, కోశాధికారి చుంచు నారాయణ, సభ్యులు స్వర్గం బాలకిషన్, పొట్టబత్తిని వెంకటేష్, నాయకులు ఆడపు రామకృష్ణయ్య, పొట్టబత్తిని నరేందర్, సకినాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న తెలం గాణ మోడల్ స్కూల్లో 2026 -27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కొర్ర శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.ఆరో తరగతిలో కొత్త ప్రవేశాలతో పాటు,ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు వివిధ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.దరఖాస్తుల స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి ప్రారంభమై ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19,2026 న నిర్వహిస్తామన్నారు.ఓసీ విద్యార్థులు 200 రూపాయలు, బీసీ,ఎస్సీ, ఎస్టీ,దివ్యంగా విద్యార్థులు 125 రూపాయలు రుసుము చెల్లించాలని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. మరింత సమాచారం కోసం పాఠశాల కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

## శివాజీ విగ్రహ స్థాపనకు విరాళం అందజేత

**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో 200 మంది యువత చిరకాల స్వప్నం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన.వారి కోరిక మేరకు గాయపాక భాస్కర్ శివాజీ విగ్రహ స్థాపనకు తన వంతు సహా యంగా తన తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం 25,000 వేల రూపాయలు విరాళం గా సోమవారం యూత్ సభ్యులకు అందజేశారు.యువతను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందజేస్తున్న గాయపాక భాస్కర్ను గ్రామస్తులు అభినందించారు.

